# కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,నవంబర్5(తెలంగాణ వీణ ):

కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్సంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.

# 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్5(తెలంగాణ వీణ ):

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

# గురకుల పాఠశాలల్లో కనీస వసతులు

మొదటి పేజీ తరువాయి

# మృగ్యం

ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్లు సర్కార్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం, మంత్రులు మహారాష్ట్ర ,ఝార్ఖండ్ ఎన్నికల బిజీగా ఉన్నారని.. రెసిడెన్షియల్ స్కూళ్ల పై పట్టించుకునే తీరిక వారికి లేదన్నారు. రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితిపై అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం కాదు.. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదన్నారు. కేసీఆర్ హాయాంలో 1023 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థిపై సంవత్సారానికి లక్షా 20 వేల రూపాయలు కేసీఆర్ వెచ్చించారని తెలిపారు. కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి తీసుకుపోయారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటులో లేవన్నారు. విద్యార్థులు పడుకునేందుకు కనీసం మంచాలు లేవన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లకున్న పేరును పాడు చేయొద్దని హరీశ్‌రావు పేర్కొన్నారు

మొదటి పేజీ తరువాయి

# రాహుల్ మాట ప్రకారం కులగణన

పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. మనది రైజింగ్ తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమన్నారు. కులగణన పూర్తి చేసి బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ వేదికపై తీర్మానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు రాగా ఆయనకు సిఎం రేవంత్ తదితరులు ఘనంగా స్వాగతంపలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి తెలంగాణలో ప్రారంభించనున్న కుల గణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు. బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో ఈ సదస్సు జరిగింది.



# శోక నగరాన్ని సందర్శించండి

## రాహుల్రాక సందర్భంగా హరీష్ రావు పోస్ట్

హైదరాబాద్,నవంబర్5(తెలంగాణ వీణ ):

హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ ముందుగా అశోక్‌నగర్ వెళ్లాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్ వెళ్లాలని.. అక్కడి నిరుద్యోగ యువతను కలవాలని.. ఆ యువత పట్ల ప్రభుత్వం ఎలా ప్రవర్తించిందో చూడాలంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ఇటీవల గ్రూప్-1 విద్యార్థుల ఆందోళనలతో హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తీవ్ర హైటెన్షన్ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. జీవో నెంబర్ 29ను రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున నిరుద్యోగులు నిరసనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పాటు అరెస్టులు చేశారు. పలు చోట్ల లాఠీచార్జ్‌లు కూడా జరిగాయి. నిరుద్యోగుల ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అశోక నగరాన్ని సందర్శించండి రాహుల్ గాంధీ.. మీరు ఎన్నికల ముందు అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువతను కలిసిన ప్రదేశంలోనే, మీ సో-కాల్డ్ ప్రజా పాలన విద్యార్థులపై కర్కశంగా వ్యవహరించింది. లాఠీ చార్జ్ చేసి వీపులు పగలగొట్టింది. ఈ దారుణాలు మీకు తెలుసా. హైదరాబాద్‌కు వస్తున్న మీరు ఒకసారి అశోక్ నగర్‌ను సందర్శించి ఆ విద్యార్థులతో మాట్లాడి.. వారి ఆవేదనను వినండి, శోక నగర్‌గా మార్చిన మీ ప్రభుత్వ తీరును చూడండి. మీరు వాగ్దానం చేసిన 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 10? ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదు. టీఎస్పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు, ప్రక్షాళన సంగతి దేవుడెరుగు, టీఎస్పీఎస్సీని టీజీపీఎస్‌గా పేరు మార్చి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు, కానీ అది కేవలం జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. పది నెలల కాలంలో నిరుద్యోగ భృతి, 5 లక్షల రూపాయల యువ వికాసం పథకం వంటి హామీల ఊసు కూడా లేదు. నిరుద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల మీరు మీ పార్టీ చూపిన కపట ప్రేమ బట్టబయలైంది. కాంగ్రెస్ ప్రభుత్వ కర్కశ పాలనను నిరుద్యోగ యువత తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందని అంటూ ఎక్స్‌లో హరీష్‌రావు పోస్టు చేశారు.

మొదటి పేజీ తరువాయి

## మహారాష్ట్ర ఎన్నికలకు ముందు శరద్ పవార్

# అనూహ్య ప్రకటన

రాజకీయ కురువృద్ధుడు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఎన్సీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ మహారాష్ట్ర ఎన్నికలకు ముందు సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేసే ఉద్దేశం లేదని ఆయన వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ పదవీకాలం పూర్తయిన తర్వాత తిరిగి కొనసాగాలా లేదా అనేదానిపై ఆలోచిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుత రాజ్యసభ ఎంపీ గడువు సమీపిస్తోందని ఆయన పేర్కొన్నారు. “నేను 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. లోక్‌సభకు పోటీ చేయను. ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయబోను. ఏ ఎన్నికల్లోనూ మీరు నన్ను ఓడించలేదు. ప్రతి ఎన్నికలోనూ మీరు నన్ను గెలిపించారు. కాబట్టి నేను ఎక్కడో ఒక చోట ఆపాలి. కొత్త తరాన్ని తీసుకురావాలి. అయితే నేను సామాజిక సేవను వదలడం లేదు. నాకు అధికారం అక్కర్లేదు” అని శరద్ పవార్ పేర్కొన్నారు. తన మనవడు యుగేంద్ర పవార్‌కు మద్దతుగా బారామతి నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల బహిరంగ ర్యాలీలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా శరద్ పవార్ నొక్కి చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి తాను ఏ ఎన్నికల్లోనూ గెలవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. “నేను అధికారంలో లేను. నేను రాజ్యసభలో ఉన్నాను. రాజ్యసభ ఎంపీ గడువు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలే మిగిలి ఉంది. నేను ఇప్పటికే 14 ఎన్నికల్లో పోటీ చేశాను. ఇంకా ఎన్నిసార్లు పోటీ చేస్తాను. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల వారికి, ఆదివాసీలకు అవకాశం ఇవ్వాలి. ప్రస్తుతం నేను చేస్తున్న సేవను కొనసాగించడానికి ఎన్నికలు అవసరం లేదు. “జాతీయ రాజకీయాలు మాత్రమే చేయాలని 30 సంవత్సరాల క్రితం నేను నిర్ణయించుకున్నాను. రాష్ట్ర బాధ్యత అంతా అజిత్ పవార్‌కు అప్పగించాను. దాదాపు గత 25 నుంచి 30 ఏళ్లుగా రాష్ట్ర బాధ్యతలు అజిత్ పవార్ వద్దే ఉన్నాయి. ఇక వచ్చే 30 ఏళ్ల కోసం ఏర్పాట్లు చేయాలి” అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. కాగా ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అజిత్ పవార్‌పై మేనల్లుడు యుగేంద్ర పవార్ పోటీ చేస్తున్నారు. పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతి నియోజకవర్గంలో వీరిద్దరూ తలపడుతుండడం ఆసక్తికరంగా మారింది. కాగా పవార్ రాజ్యసభ పదవీకాలం 2026 సంవత్సరంలో పూర్తవుతుంది.

# ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

## కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,నవంబర్5(తెలంగాణ వీణ ):

మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్ ఎల్ సి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

**తెలంగాణ వీణ ములుగు**

తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ములుగు,తునికి బొల్లారం, ఆర్ అండ్ ఆర్ కాలనీ,బండ తిమ్మాపూర్, సింగన్న గూడ, కొత్తూరు, శ్రీరాంపూర్, లక్ష్మక్క పల్లి, వంటిమామిడి పాఠశాలలో సంఘ సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్ ఎల్ సి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని,కుల గణన విధులను కేవలం ప్రాథమిక, పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే కేటాయించడాన్ని ఖండిస్తూ,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి మధ్యాహ్న భోజనం పెట్టించి తరువాత సెన్సెస్ విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు ఇచ్చారని, మధ్యాహ్నం సర్వేకు వెళ్ళితే గ్రామస్తులు ఎవ్వరు అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులందరికి సర్వే విధులు కేటాయించాలని, ఉదయం పూట సర్వే నిర్వహించి ,పాఠశాలల కు ఆటంకం కలగకుండా నిర్వహించే విధంగా కుల గణన ఉత్తర్వులను సవరించి విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమంలో జోన్ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాధర్ రెడ్డి, రాజ నర్సింహా, సీనియర్ నాయకులు యూసఫ్, నర్సింహా రావు, భాస్కర్ పాల్గొన్నారు




## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### -కొత్త కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**తెలంగాణవీణ, హైదరాబాద్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మొమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటి, డక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని కోరారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై కమిషనర్ కు ఫిర్యాదు



చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## రసవత్తరంగా ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ పోటీల ఎంపికలు





**చేగుంట తెలంగాణ వీణ నవంబర్ 5**

ఈరోజు చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,అండర్ 17, అండర్ 19 బాల బాలికల రగ్బీ పోటీలకు మెదక్ ఉమ్మడి జిల్లా నుండి 350 మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొనగా అందులో నుండి మంచి ప్రతిభ కనబరిచిన 36 మంది బాలికలను 36 మంది బాలురను రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని కోచ్ కరణం గణేష్ రవికుమార్, మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి రమేష్,జిల్లా పీ.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు నాగరాజు, సెలక్షన్ కమిటీ ఇన్చార్జ్ శారద తెలిపారు. అండర్ 17 బాల,బాలికల రాష్ట్రస్తాయి పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కేఎల్ఆర్ క్రికెట్ గ్రౌండ్లో రాష్ట్ర ఎంపిక పోటీలు జరుగుతాయని వారు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి పాల్గొని క్రీడాకారులు క్రీడాకారునిలు ప్రతినిత్యం శ్రద్ధతో ప్రాక్టీస్ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించి చదువుకునే స్కూల్ కి, కాలేజీకి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అలాగే క్రీడల వల్ల రెండు శాతం కోటతో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి,సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు భరత్ రెడ్డి,ప్రధాన కార్యదరిది అజయ్,,రగ్బీ రెఫరీలు నవీన్,మహేష్,శ్రీనాథ్,పీ.ఈ.టి లు నరేష్,ప్రవీణ్,శేఖర్,శంకర్,నర్సింలు,సరితా, మంజుల,,ప్రభు,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన టీయూడబ్ల్యూజే బృందం

**తెలంగాణవీణ, హైదరాబాద్**

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఎస్.హరిష్ ను మంగళవారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా జర్నలిస్టుల సమస్యలను వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సలహాలతో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హరిష్ తెలిపారు. ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలకూరి రాములు, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రాజేష్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్ లు ఉన్నారు.



## సీసీ రోడ్డు పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - కార్పొరేటర్ శాంతి

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ చేపడుతున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ లు పరిశీలించారు. ఎర్రగుంట ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ వద్ద, పోచమ్మ గుడి , ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు సుమారు రూ. 54 లక్షల వ్యయంతో ఇక్కడ సీసీ రోడ్డు పనులను ప్రారంభించామనీ పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించి రోడ్డు పనులను పూర్తి చేయాలని సూచించారు. కాలనీవాసులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, రామచందర్, దాసరి కర్ణ, మంగోల్ శివ,విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్,మల్లేష్,చిలుక శంకర్ లు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సలహాదారులు గా బొద్దున బాపూజీ నియామకం.

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి...**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సలహాదారులుగా మౌలాలి డివిజన్ గీతానగర్కు చెందిన బొద్దున బాపూజీ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాకు కేటాయించిన పదవికి న్యాయం చేస్తానని సంఘం కార్యవర్గానికి ఎప్పటికప్పుడు అనుకూలంగా సరైన సలహాలు ఇచ్చి సంఘం అభివృద్ధిలో అన్ని విధాల పాలుపంచుకుంటారని తెలిపారు నాకు ఈ పదవి ఇచ్చిన కేటాయించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, గౌరవాధ్యక్షులు బూర మల్లేశం కు కృతజ్ఞతలు తెలిపారు.. నాపై ఉంచిన నమ్మకానికి అన్ని విధాల వారికి చేదుడు వాదోడుగా ఉంటానని నా పదవికి న్యాయం చేస్తానని తెలిపారు




## కొనసాగుతున్న ఎమ్మెల్యే పాల్వాయి దీక్ష

### అటవీ అధికారులపై చర్యకు డిమాండ్

**కొమురంభీం,నవంబర్5(తెలంగాణ వీణ ):**

అటవీ అధికారులపైచర్యతీసుకోవాలని కోరుతూ చేపట్టిన ఎమ్మెల్యే పాల్వాయి దీక్ష కొనసాగుతున్నది. సిర్పూర్ (టి ) అటవీ శాఖ కార్యాలయం ముందు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఈ దీక్ష రెండురోజులుగా కొనసాగుతోంది. సోమవారం నుంచి ఎమ్మెల్యే దీక్ష చేస్తుండటంతో ఆయన ఆరోగ్యంపై బీజేపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. వైద్యులు ఎమ్మెల్యేను పరీక్షించారు. బెంగాలీ క్యాంపు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టిన అటవీ అధికారులపై చర్యలకు ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అమాయక రైతులపై అటవీశాఖ దాడులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేదాకా దీక్ష విరమించేది లేదని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు స్పష్టం చేశారు.కాగా.. వారం రోజుల క్రితం మండలంలోని బెంగాలీ క్యాంపునకు చెందిన ఏడుగురిపై అక్రమంగా కేసుపెట్టి చితకబాధిన అటవీశాఖ అధికారుల తీరును నిరసిస్తూ నిరాహారదీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో సైతం అటవీశాఖ అధికారులు వన్యప్రాణులను చంపారన్న నెపంతో లక్షలు వసూలు చేసి కాగజ్నగర్ డీఎఫ్వోకు కట్టబెట్టారని ఆరోపించారు. అలాగే కాగజ్నగర్ డివిజన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుంచి అటవీశాఖకు మంజూరైన కంపా నిధులలో అటవీ అధికారులు లక్షలరూపాయల అవినీతికి పాల్పడ్డారని అవికూడా బహిర్గతం చేయాలన్నారు.

## రాహుల్ గాంధీ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

హైదరాబాద్ నగర పర్యటనకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీకి బేగంపేట విమానాశ్రయం వద్ద స్వాగతం పలుకడానికి సికింద్రాబాద్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్లో జరిగిన కులగనణ సంప్రదింపుల సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఇంచార్జి ఆదం సంతోష్కుమార్, చింతల్ కిట్టు, శషాంక్, ప్రమోద్, వెంకట్, రాజు, నరేష్ తదితరులున్నారు.



# జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా రెండోసారి ఆనంద్ కుమార్





**తెలంగాణ వీణ హైదరాబాద్.....**

జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సికింద్రాబాద్ నూతన అధ్యక్షుడుగా రెండోసారి సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన జి. ఆనంద్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి జీహెచ్ఎంసీ గ్రేటర్ హైదరాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఆనంద్ కృషి చేస్తూ అందరి మన్నలను పొందుతూ రెండోసారి అధ్యక్షుడుగా ఎన్నిక కావడం హర్షించ తగ్గ విషయం అన్నారు. రెండోసారిగా అధ్యక్షుడిగా అనంద్ కుమార్ ఎన్నిక కావడం పట్ల పలువురు కాంట్రాక్టర్లు హర్షం వ్యకం చేసి అభినందించారు. అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా కాంట్రాక్టర్ గా కొనసాగడం ఒక ఎత్తు అయితే కాంట్రాక్టర్ల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. కాంట్రాక్టర్లకు రావలసిన బకాయిలను సమయానూకూలగంగా వచ్చేలే అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గా వెంకటేష్, కోశాధికారి జి. నరసింహ, సలహాదారులుగా ఎస్. శ్రీనివాస్, ఎం.డి రషీద్, ఎమ్మెస్ కృష్ణ, ఆర్.యాదయ్య తోపాటు ఉపాధ్యక్షులు ముదావత రాజు, కుంభం వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా ఆముల శేఖర్, ఎం.డి ఆజాం, చేవెళ్ల రమేష్, టి వీరమ్మ తోపాటు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ వి.సి. ప్రొఫెసర్ యం.కుమార్, ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ జితేందర్ నాయక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ బి లావణ్యను సత్కరించిన ఉస్మానియా యూనివర్సిటీ నిజాం కాలేజ్ అధ్యాపకులు.

**తెలంగాణ వీణ/ఓయూ:**



నిజాం కాలేజ్ అధ్యాపక బృందంగా విసి ప్రో.కుమార్, ఓఎస్డి ప్రో.జితేందర్ నాయక్, యు జి సి డి ప్రొఫెసర్ లావణ్య మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ ఎం మనోహర్ మాట్లాడుతూ 107 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీకి మాదిగ సామాజిక వర్గానికి చెందిన అత్యంత విజ్ఞానవంతుడు, పరిశోదనలో అగ్రభాగాన నిలిచే విలువలకు చిరునమైన ప్రొఫెసర్ ఎం కుమార్ ను బీసీ గా నియమితులు కావడం ఎంతో ఆనందించదగిన విషయమని తెలియజేశారు. అందరి మేకమై యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ ఎస్ వీ రత్నం, ఇంగ్లీష్ విభాగపు అధ్యాపకులు డా. పి.జీవన్, అర్థశాస్త్ర విభాగం డాక్టర్ రంజిత్ డి తదితరులు పాల్గొన్నారు.



# చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల


## బీరప్ప గడ్డ ను మోడల బస్తీగా తీర్చిదిద్దడమే లక్ష్యం... కార్పొరేటర్ బన్నాల





**తెలంగాణ వీణ, ఉప్పల్.....**

చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటించారు.బీరప్ప గడ్డ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు కోకొండ జగన్ పిట్టల రామచందర్ అభ్యర్థన మేరకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వివిధ శాఖల అధికారుల, సిబ్బందితో కలిసి బస్తి పర్యటనలో భాగంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కార దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించడం జరిగింది. పర్యటనలో భాగంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారి దృష్టికి ఎలక్ట్రికల్ ఐరన్ పోల్స్ ని తొలగించి సిమెంట్ పోల్స్ వేయాలని, అదేవిధంగా పోల్స్ కి పోల్స్ కి మధ్యలో చాలా దూరం ఉండి కరెంట్ తీగలు బాగా కిందికి ఉండడం చేత ఇంటర్పోల్స్ వేయాల్సిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా బాగా దెబ్బతిన్న ఎలక్ట్రికల్ పోల్స్ ని మార్చి నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కొన్ని వీధుల్లో వాటర్ లో ప్రెషర్ రావడంతో కొత్త వాటర్ పైపులను వేయాలని,రెండు చోట్ల చెత్త డంపింగ్ పాయింట్ గా మారిందని వాటిచోట కెమెరాను ఏర్పాటు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ను కోరారు.అదేవిధంగా రెండు వీధుల్లో సీవరేజ్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన సేవరేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు,బాగా దెబ్బతిన్న సిసి రోడ్లను కొత్త సిసి రోడ్లుగా మార్చాల్సిందిగా సభ్యులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పైన చెప్పిన ప్రతిపాదనలు వివిధ శాఖల అధికారులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని వెంటనే అవన్నీటిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో సాంక్షన్ చేయించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,జిహెచ్ఎంసి డి ఇ వినీల్ కుమార్ గౌడ్, ఏఈ వినీత్ రావు, శానిటేషన్ సూపర్వైజర్ జగన్, వాటర్ వర్క్స్ లైన్మెన్ శ్రీశైలం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అశోక్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ బాలరాజ్, ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ బాలు, శివరేజ్ సిబ్బంది ఉపేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జగన్ ,సాల్మన్ రాజ్ ,సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్ ,విష్ణు, చంద్రయ్య ,బండి రాజు, ఉపాధ్యక్షులు నర్సింగ్ , జాయింట్ సెక్రెటరీ గణేష్, ట్రెజరర్ మార్క శీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాంగిర్, సభ్యులు రవితేజ, సతీష్, విష్ణు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నవంబర్ 7 నుంచి ఐనోన్ చర్చి గ్రేస్ పెస్టివల్స్

**తెలంగాణ వీణ, హైదరాబాద్.**

తార్నాక ఐనోన్ చర్చి ఆధ్వర్యంలో నవంబర్ 7,8,9,10 తేదీల్లో గ్రేస్ పెస్టివల్స్-2024ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఐనోన్ మినిస్ట్రీస్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఆర్. విలియం కేరి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. నాచారం హెచ్ఎంటీలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో నాలుగు రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలకు కృప పండుగులు జరుగుతాయన్నారు.

# ఈనెల 26న హైదరాబాదులో పెన్షన్ దారులు ఆవేదన సభ



**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

ఈ నెల తేది. 26న హైదరాబాద్లో జరిగే పెన్షనదారుల ఆవేదన సభకు మల్కాజిగిరి నుండి వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు అతిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరుతూ మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు పతంగి. మంగమ్మ గ పిలుపు మేరపు మల్కాజిగిరి జి. ఎచ్ ఎం సి కార్యాలయం సమావేశం పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వికలాంగులకు రూ. 6000) వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ. 4000/ చేస్తామని చెప్పి. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా పెన్షన్ ఇవ్వడం లేదు. జులై నెలలో కలెక్టర్ కార్యక్రమం ముందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ధర్నాలు నర్వహించగా వికలాంగుల శిశు సంక్షేమ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ సీతక్క మీడియా ముందుకు వచ్చి పెన్షన్స్, కొత్త పెన్షన్స్ ఆగస్టు 1వ తేదీ నుండి ఇస్తామని ప్రకటన చేసారు. ఆ ప్రకటన చేసి కూడా మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు. కావున ఇప్పటికన్న సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్స్ పెండింగ్లో ఉన్న పెన్షన్స్ మంజూరు చేసి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.లేని యెడల పెన్షనదారులు అందరూ ఉద్యమించవలసి వస్తుంది.పక్క రాష్ట్రం ఆంధ్రాలో ప్రభుత్వం ఏర్పాటు అయిన 15 రోజులోనే పెన్షన్ పెంచి ఇస్తూ మాట నిలిపుకున్నారు అక్కడి ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు తెలిపారు.



తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా తెలుస్తుంది..
జనరల్ NEWS
06 బుధవారం, నవంబర్ 2024

# హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సివరేజ్ ఎం డి ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ కు న్యాయం చేయండి

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

గత రెండు సంవత్సరాల క్రితం వినయ్ నగర్,డివిజన్ 2ఎ,సైదాబాద్,వినయ్ నగర్ సెక్షన్ వాటర్ సప్లై కి సంబంధించి న టెండర్ కాంట్రాక్టర్ దక్కించు కున్నారు,టెండర్ విలువ 28,60,000 లక్షల రూపాయలు,రెండు సంవత్సరాలు హెచ్ ఎం డబ్లు ఎస్ ఎస్ బి కాంట్రాక్టర్ కు అగ్రిమెంట్ చేసారు టెండర్ కు సంబంధించి ఇఎండీ అమౌంట్ కట్టారు, నవంబర్,2022 నుంచి మార్చి,2024 వరకు కాంట్రాక్టరు పని చేశాడు,ఏప్రిల్ 2024 నుంచి వినయ్ నగర్ సెక్షన్ మేనేజర్ వాటర్ సప్లై కి సంబంధిన పనులు లేవని ఆ కాంట్రాక్టరు కు ఏప్రిల్,2024 నుంచి అక్టోబర్,2024 ఈ రోజు వరకు ఆ కాంట్రాక్టర్ కు పనులు లేవని ఇబ్బంది పెడుతున్నారు అని కాంట్రాక్టరు ఆవేద న వ్యక్త పరిచాడు, ఈ సమస్య గురించి డివిజన్ 2ఎ,జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ నాయక్, గారిని కలిసి కాంట్రాక్టర్ వినయ్ నగర్ సెక్షన్ మేనేజర్ గత కొన్ని నెలల నుంచి కంప్లైంట్స్ లేవు ఎలాంటి పని లేదని చెప్పారు అని తన సమస్యను తెలిపిన స్పందించ లేదు డివిజన్ జనరల్ మేనేజర్,శ్యాంసుందర్ నాయక్ స్పందినందున జనరల్ మేనేజర్ కు తేది 24-08-2024 కాంట్రాక్టర్ రిప్రసెంటేషన్ ఇచ్చారు ఐన డివిజన్ జనరల్ మేనేజర్ నుంచి ఈ రోజు వరకు కాంట్రాక్టర్ ఇచ్చిన రిప్రెజెన్టెటిసన్ కు ఎలాంటి జవాబు ఇవ్వలేదు కాంట్రాక్టరు ఎలాంటి న్యాయం జరగలేదు అని పై అధికారి ఐన డైరెక్టర్ ఆపరేషన్ -1,విజయ్ రావు కి ము రెండు నెలల క్రితం రిప్రజెంటేసన్ ఇచ్చారు ఐన డీపీఓ నుంచి ఈరోజు వరకు ఎలాంటి జవాబ్ లేదు,పై అధికారులకు కాంట్రాక్టరు కు ఎలాంటి న్యాయం లభించలేదు డివిజన్ 2ఎ లో ఉన్నా అన్ని సెక్షన్లలో మేనేజర్ లు కాంట్రాక్టరు లతో వర్క్ చెపిస్తున్నారు,,కానీ ఈ వినయ్ నగర్ సెక్షన్ లో గత ఎనిమిది నెలల నుంచి వర్క్(పని) లేదని కాంట్రాక్టర్ కు పని ఇవ్వక పొడానికి మేనేజర్ కావాలని కాంట్రాక్టర్ ను గత ఎనిమిది నెలలనుంచి ఇబ్బంది పెడుతున్నాడు గత 8నెలల నుంచి తన పై ఆధారపడి ఉన్న లేబర్ ఇబ్బంది పడుతున్నారు ఐన హెచ్ ఎం డబ్లు ఎస్ ఎస్ బి ఆధికారులు స్పందించక పోవడం హాస్యాస్పదం ఐన కాంట్రాక్టరు ధైర్యాన్ని కోల్పోకుండా పై సమస్య పై తేది 21-09-2024 న,డివిజన్ 2ఎ జనరల్ మేనేజర్,శ్యాంసుందర్ నాయక్(పీ ఐ ఒ) ఆర్ టీ ఐ అప్లికేషన్ పెట్టాడు ఐన డివిజన్ జనరల్ మేనేజర్,ఆర్ టి ఐ అప్లికేషన్ ఇచ్చి 40 రోజులు గడిచినా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు అంటే జలమండలి అధికారులు వారి విధులు ఎలా నిర్వర్తిస్తున్నారు అనేది ఈ కాంట్రాక్టర్ పడుతున్న బాధలు చూస్తే అర్థమవుతుంది కావున పై తెలిపిన సమస్యను జలమండలి ఎం డి గారు ఈ కాంట్రాక్టర్ కు జరుగుతున్న అన్యాయానికి సరైన న్యాయం చేయాలని కాంట్రాక్టర్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది. ,, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...**

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు డివిజన్ల వారిగా స్థానిక నాయకులతో కలిసి తన చేతుల మీదుగా చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. వినాయక నగర్ డివిజన్ చెందిన గౌసియా 60000, నవ్యకు 8500, మచ్చ బొల్లారం డివిజన్ కు బాలయ్యకి 24000, గౌతమ్ నగర్ డివిజన్ చెందిన అంజమ్మ 33000, మనీషా 55000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు బద్దం పరశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ గుప్తా, గుత్తి రామచందర్, సర్వేష్ యాదవ్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు



# బిష్ణోయ్ ఫొటోలతు టీషర్టులు ఇ-కామర్స్‌పై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (తెలంగాణ వీణ ):**

బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్‌కు వరుస హత్య బెదిరింపులు, బాబా సిద్ధిఖీ హత్య కేసు, జైల్లో ఉంటూనే టార్గెట్లను పూర్తి చేస్తుండటం వంటి కారణాలతో బిష్ణోయ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఈ నేపథ్యంలో మీషో, ఫ్లిప్‌కార్ట్, టీషాపర్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు గ్యాంగ్‌స్టర్ చిత్రాలతో కొన్ని టీషర్టులను విక్రయించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయా ప్లాట్ ఫామ్‌లు లారెన్స్ బిష్ణోయ్ చిత్రాలతో కూడిన టీషర్ట్‌లను ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాయి. ఆ టీషర్ట్స్‌పై బిష్ణోయ్‌ను 'గ్యాంగ్‌స్టర్', 'హీరో' అంటూ పేర్కొనడం ప్రధానంగా చర్చకు దారితీస్తోంది. మీషో సంస్థ ఈ టీషర్ట్స్ ధరను రూ.166 నుంచి రూ.177 తో విక్రయిస్తోంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని సైజుల్లోనూ ఈ టీషర్ట్‌లను తమ సైట్‌లో అందుబాటులో ఉంచింది. వీటిని చూసిన అలీషాన్ జాఫ్రీ అనే జర్నలిస్టు ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పోస్టు చేయడంతో.. ఈ అంశం వెలుగులోకి వచ్చింది. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సదరు ప్లాట్‌ఫామ్స్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో మీషో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఆయా ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నాం. మా వినియోగదారులందరికీ సురక్షితమైన,

విశ్వసనీయమైన షాపింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందించేందుకు మీషో కట్టుబడి ఉంది' అంటూ మీషో ప్రతినిధి ఒకరు తెలిపారు.




# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

## పుట్టలో పాలుపోసి భక్తి చాటుకున్న మహిళలు

**వేములవాడ,నవంబర్5(తెలంగాణ వీణ ):**



కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజలను చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్టును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు. నాగుల చవితికి పుట్టకు నూలు చుట్టి పూజ లు చేస్తారు. పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా నాగు పాము పుట్టల వద్ద స్థానిక దేవాలయాల వద్ద సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణెళ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోయటానికి ఉదయం నుండి బారులు తీరారు. పుట్టకు పూజలు చేసి పాలు పోసి తమని చల్లా చూడమంటూ నాగదేవతను వేసుకుంటున్నారు. వేములవాడ,ధర్మపురిలో నాగుల చవితి వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే పుట్టలో పాలు పోసేందుకు మహిళలు తరలివచ్చారు. నాగదేవత విగ్రహంపై పాలు పోసి, మొక్కలు చెల్లించుకుంటున్నారు. పుట్టపై దీపం వెలిగించి, పూలు, పండ్లు పెట్టి నాగేంద్రుడి కృపాకటాక్షాలు తమపై ఉండాలని పుట్ట మట్టి బొట్టు పెట్టుకొని పూజలు నిర్వహించారు. పలు జిల్లాలోని ప్రజలు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సిద్దేశ్వరాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప, కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహిళా భక్తులు నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# ధనికుల వద్దకు తిరుపతి లడ్డూలు..! టీటీడీపై విమర్శలు

**చెన్నై, నవంబర్ 5 (తెలంగాణ వీణ ):**

ఖరీదైన భక్తుల చెంతకు చేర్చేందుకు కొంతమంది టీటీడీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో టి.నగర్ వెంకటనారాయణరోడ్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న విషయం తెలిసిందే. తిరుమల తరహాలోనే ఇక్కడా ఆలయ ప్రాంగణంలోనే లడ్డూలను విక్రయిస్తుంటారు. అయితే గత కొంతకాలంగా వారానికి రెండుసార్లు తిరుమల నుంచి లడ్డూలు వస్తుండడంతో భక్తులకు విరివిగా లభ్యమవుతున్నాయి. కొన్నిసార్లు అవసరానికి మించి లడ్డూలు వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొంతమంది ఆలయ సిబ్బంది లడ్డూలను ధనికులైన భక్తుల నివాసాలకు తీసుకెళ్లి ఇస్తున్నట్లు సమాచారం. స్వామివారి ప్రసాదాన్ని అందించి, వారి నుంచి తమకు 'కావాల్సిన'వి పొందుతున్నట్లు తెలిసింది.ఇటీవలి కాలంలో ఈ 'ప్రసాద వితరణ' మరీ ఎక్కువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని అరికట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ కు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. రెండు వారాల క్రితం ఇక్కడకు తనిఖీకి వచ్చిన విజిలెన్స్ అధికారులకు సైతం ఫిర్యాదులందాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు సైతం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఆరోపణలు నిజమని తేలడంతో విజిలెన్స్ అధికారులు నివేదికను రూపొందించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే చర్యలుంటాయని టీటీడీ వర్గాలు తెలిపాయి. కాగా ఇద్దరు ఉద్యోగులు సుదీర్ఘకాలంగా చెన్నై ఆలయంలోనే పని చేయడం పట్ల కూడా విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులందినట్లు తెలిసింది.



# రాహుల్ స్వాగతంలో అంబనీతో ఉన్న ఫ్లెక్సీలు- కావాలనే చేశారని మండిపడుతున్న అనుచరులు

**హైదరాబాద్,నవంబర్5(తెలంగాణ వీణ ):**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీతో కలిసి రేవంత్ రెడ్డి దిగిన ఫ్లెక్సీలు కూడా ఉన్నాయి. అయితే కొందరు వీటిని కావాలనే ఏర్పాటుచేసినట్లు అర్థంఅవుతోంది. దీనిపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదానీ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం, పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించడం జరిగింది. అయితే రామన్నపేటలో అంబానీకి చెందిన అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని స్థానికులు మండిపడుతున్నారు. ఇది అంబానీ- రేవంత్ బంధానికి నిదర్శనమని చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరుకావాలనే ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు అర్థం అవుతోంది.






# కమలాహారిస్ గెలుపు కోసం తమిళనాడులో ప్రత్యేక పూజలు

**చెన్నై, నవంబర్ 5 (తెలంగాణ వీణ ) :**

కమలా హారిస్ గెలుపుకై తమిళనాడులో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తిరువరూర్ జిల్లాలో గల హారిస్ పూర్వీకుల గ్రామం తులసేంద్రపురంలో స్థానికులు ఇవాళ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు.. కమలకు మద్దతుగా గ్రామ వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద భారీగా పోస్టర్లు పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అమెరికా ఎన్నికల వేళ.. ఇటీవలే కొంత కాలంగా ఈ గ్రామం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. కమలా హారిస్ తల్లి పేరు శ్యామల. 19 ఏండ్ల వయసులో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లింది. ఆ రోజుల్లో ఆ కుటుంబానికి అమెరికాలో తెలిసిన వాళ్లు కానీ, సాయం చేస్తామన్న వాళ్లూ కానీ ఎవరూ లేరు. న్యూఢిల్లీలోని లేడీ ఇర్విన్ కళాశాలలో హోమ్‌సైన్స్ చదువుతూ ఇంట్లో ఎవరికీ తెలియకుండా శ్యామల అమెరికాలో పై చదువుకు దరఖాస్తు చేసింది. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో సీటు వచ్చింది. స్కాలర్‌షిప్ వచ్చింది. శ్యామల వాళ్ల నాన్న సెంట్రల్ సెక్రటేరియట్ ఉద్యోగి. తండ్రి అంగీకారంతో తమిళనాడు నుంచి అమెరికా బయలుదేరింది శ్యామల. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఎండోక్రైనాలజీలో పీహెచ్‌డీ పట్టా సాధించింది. అక్కడే (బ్రిటిష్) జమైకా నుంచి అమెరికా వచ్చిన ఎకనామిక్స్ విద్యార్థి డొనాల్డ్ జె. హారిస్ ఆమెకు పరిచయం అయ్యాడు. ఆ తర్వాత వాళ్లిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇల్లినాయిస్ యూనివర్సిటీలో ఇద్దరూ ఉద్యోగాల్లో చేరారు. ఆ తర్వాత వేర్వేరు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తూ ప్రయాణాలు చేశారు. ఈ దంపతులకు రెండో సంతానంగా కమలా హారిస్ పుట్టింది. అమెరికాలో పెరిగినా అమ్మమ్మ ఊరైన మద్రాస్‌తో హారిస్‌కు అనుబంధం ఉంది. చాలాసార్లు ఇక్కడికి వచ్చింది.





# కూలిపోతున్న మిగ్.29 ఫైటర్‌జెట్ వీడియో వైరల్

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (తెలంగాణ వీణ ) :**

భారత వాయుసేనకు చెందిన మిగ్-29 ఫైటర్‌జెట్ సోమవారం ఆగ్రా సమీపంలో కూలిపోయిన విషయం తెలిసిందే. సాధారణ శిక్షణలో భాగంగా పంజాబ్‌లోని అదంపూర్ నుంచి యూపీలోని ఆగ్రాకు ప్రయాణిస్తున్న ఈ యుద్ధవిమానం సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయింది. పారాచూట్ సాయంతో పైలట్ సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఫైటర్ జెట్ కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. ఘటనపై విచారణకు ఆదేశించినట్టు అధికారులు వెల్లడించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. అయితే, యుద్ధ విమానం కూలిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ విమానం భూమిని చేరడానికి ముందు వేగంగా కిందకు పడిపోతున్నట్లు వీడియోలో కనిపించింది. అంతేకాదు.. పారాచూట్ సాయంతో పైలట్ బయటకు రావడం కూడా కనిపిస్తోంది.





# ప్రైవేటు ఆస్తులపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (తెలంగాణ వీణ ):**

ప్రైవేటు ఆస్తులపై ప్రభుత్వ హక్కుల పరిధి ఎంతవరకు అనే అంశంపై సుప్రీంకోర్ట్ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అన్నీ ప్రైవేటు ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం పంపిణీ చేసేందుకుగానూ అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోజాలవని స్పష్టం చేసింది. ఈ మేరకు రాజ్యాంగ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు 9 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం 8:1 మెజారిటీతో ఈ తీర్పు ఇచ్చింది. ఈ కీలక తీర్పుని సీజేఐ డీవై చంద్రచూడ్ ప్రకటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను రాష్ట్రం స్వాధీనం చేసుకునే హక్కు లేదన్నారు. ఈ మేరకు గతంలో జస్టిస్ కృష్ణయ్యర్ ఇచ్చిన తీర్పును మెజారిటీ తీర్పు తోసిపుచ్చింది. ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ ఆస్తులను 'సమాజ ముఖ్య వనరులు'గా పరిగణించవచ్చా?, పంపిణీ కోసం ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవచ్చా? అనే న్యాయపరమైన ప్రశ్నలపై సీజే



చంద్రచూడ్‌తో పాటు మరో ఏడుగురు న్యాయమూర్తులు అనుకూలంగా తీర్పుఇచ్చారు. ఉమ్మడి ప్రయోజనాల కోసం రాష్ట్రాలు అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చంటూ గతంలో వెలువడిన అన్ని తీర్పులను జడ్జిలు తోసిపుచ్చారు.

సీజే చంద్రచూడ్ తీర్పులో ఏముందంటే..

" కేవలం భౌతిక అవసరాలే అర్హతగా.. ఒక వ్యక్తికి చెందిన అన్ని ప్రైవేటు వనరులను కమ్యూనిటీ మెటీరియల్ రిసోర్స్‌గా పరిగణించకూడదని భావిస్తున్నాం. సందేహాస్పద వనరు గురించిన విచారణ రాజ్యాంగంలోని 39బీ నిబంధన కిందకు వస్తుంది. వనరుల స్వభావం, లక్షణాలు, సమాజానికి ఎంతవరకు ఉపయోగకరం, వనరుల కొరత, వనరుల పరిణామాలు వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజా విశ్వాస సిద్ధాంతం సమాజానికి సంబంధించిన వనరుల పరిధిలోకి వచ్చే ఆస్తులను గుర్తించడంలో దోహదపడుతుంది" అని సీజే చంద్రచూడ్ పేర్కొన్నారు.


# ఐదేళ్ల విధ్వంసం నుంచి గట్టెక్కే ప్రయత్నం

## విదేశీ పెట్టుడులు..పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యం - ఒక్కో మెట్టు ఎక్కేలా ముందుకు సాగుతున్న బాబు

## ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అమరావతి,నవంబర్5(తెలంగాణ వీణ ):**

విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ..ఒక ఎత్తయితే, గత ఐదేళ్ల జగన్ పాలనలో నష్టపోయింది కూడా అంతకు మించి అన్నట్లుగా ఉంది. ఒక్కో వ్యవస్థను పట్టాలకు ఎక్కించే ప్రయత్నాల్లో కూటమి ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం కూటిమి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టింది. సున్నాతో పరిపాలన ప్రారంభించి కూడా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో భాగస్వామ్య సదస్సుల్లో లక్షల కోట్ల విలువైన ఒప్పందాలతో ఐదేళ్ల క్రితంవరకు ఆంధ్రప్రదేశ్ ఒక వెలుగు వెలిగింది. పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేశంలో మూడో స్థానంలో ఉండగా, ఐదేళ్ల జగన్ పాలనలో అట్టడుగుకు దిగజారింది. జగన్ దావోస్ పర్యటన కూడా వినోదాలకే తప్ప రాష్ట్రాభివృద్ధికి దోహదపడలేదు. పెట్టుబడులు రాబట్టేందుకు చేసింది శూన్యం. దావోస్ టూర్ ఖర్చులకు సరిపడా ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా తేని ముఖ్యమంత్రిగా జగన్‌దే రికార్డు. గత ఐదేళ్లలో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏమైంది? స్కీమ్‌లకు తన పేరు, తండ్రి పేరు పెట్టుకోడంలో ఉన్న శ్రద్ధ, తపన, వాటిని ఫలవంతం చేయడంలో లేకపోవడం కారణంగా ఎపి ఆర్థిక స్థితి అంతకంతకూ దిగజారింది. బడుగు బలహీన వర్గాల పారిశ్రామికవేత్తలను ఎదగనీయకుండా పాలనసాగింది. స్వయం ఉపాధిని పూర్తిగా అటకెక్కించారు. టిడిపి హయాంలో ఇచ్చిన రుణాల బలవంతపు వసూళ్లపైనే జగన్ ప్రభుత్వం దృష్టి సారించింది. చంద్రబాబు హయాంలో పారిశ్రామిక, సేవా రంగాలు జెట్ స్పీడ్‌తో పరుగులు తీస్తే, జగన్ రెడ్డి వచ్చాక తిరోగమన దిశగా సాగాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. టిడిపి హయాంలో ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను గుర్తించి వాటిపైనే పూర్తిగా దృష్టిపెట్టి జిఎస్‌డిపి పెంపునకు కృషి చేసింది. దానివల్లే వరుసగా నాలుగేళ్లు డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైంది. కానీ జగన్ పాలనలో ఆయా గ్రోత్ ఇంజన్లన్నీ రివర్స్ చేసి, నెగటివ్ ట్రెండ్ తెచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాలు పూర్తిగా దిగజారాయి. మైనస్ గ్రోత్, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సున్నా పెట్టుబడులతో బడుగుల సంక్షేమం సంక్షోభంలో చిక్కుకుంది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 13వ స్థానానికి పడిపోయింది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొనడం, ప్రతి పనిలో నీకది నాకిది అనే ఫార్ములాకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోయారని పయ్యావుల అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డిఐ రూ.13,500 కోట్ల పెట్టుబడితో 18వేల మందికి ఉద్యోగాల కల్పనతో అనంతపురంలో కియా కార్ల తయారీ పరిశ్రమను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నెలకొల్పితే వైసీపీ ఎంపీ, మంత్రుల బెదిరింపుల కారణంగా కియా అగ్జిలరీ యూనిట్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కర్నూలులో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను



తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తే వాళ్ళను వైసీపీ నాయకులు తుపాకులతో బెదిరించి సోలార్ ప్యానళ్లను ధ్వంసం చేశారు. అమరావతిలో 139 సంస్థలకు భూములు కేటాయిస్తే రాజధాని పనులు ఆపేసి ఆయా సంస్థలు రాకుండా అడ్డుకొన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలతో పరిశ్రమలు రాష్ట్రం నుండి వెళ్లి పోగా, కొత్తగా రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రావాలంటేనే వణికి పోయాన్నారు. అందుకే మళ్లీ అందరిలో నమ్మకం కలిగించి ముందుకు సాగుతున్నామని మంత్రి కేశవ్ అన్నారు. వైసిపి పాలనలో ఒక్క సమ్మిట్ నిర్వహించకపోగా టిడిపి ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులను వెళ్లగొట్టి 32 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదన్నారు. ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు పాలనలో చూపిన సమర్థత, నిరంతర శ్రమ, సరళీకృత విధానాలు, పలు సంస్కరణలు సులభతర వాణిజ్యంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి దోహదపడ్డాయి. రాష్ట్రంలో వనరులు, పరిశ్రమల ఏర్పాటులో కల్పించే సౌలభ్యాలను, ప్రోత్సాహకాలను, నాయకుడి చిత్తశుద్ధి, సమర్థతలను బట్టి పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత చూపిస్తారు. పెట్టుబడుల సాధనకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలా కృషి జరిగింది. ఎవరు ఏమన్నా రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే బయటి నుంచి పెట్టుబడులు రావాలి. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పెట్టుబడిదారులు భావించాలి. అందుకే కూటమి నేత చంద్రబాబునాయుడు అలుపెరగకుండా పనిచేస్తున్నారని, మళ్లీ విశ్వాసం కల్పించేలా పెట్టుబడులను ఆకర్షించడం జరుగుతోందని ఆర్థికమంత్రి అన్నారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

Lion Satyanarayana
Email : infocheckintours@gmail.com
చెక్ ఇన్ ఎయిర్ ట్రావెల్స్
ALL DOMESTIC & INTERNATIONAL AIR TICKETS
★ TOUR PACKAGES ★ MONEY TRANSFER
★ FOREX ★ PASSPORT&VISA
Check-In
AIR TRAVELS
eMail.checkinairtravel@gmail.com, www.checkinairtravels.com
Add: GLOBE ARCADE, FLAT NO-101-B, OPP. ECIL BUSSTAND
ECIL MAIN ROAD, HYDERABAD -62
7569615757, 9618391333, 040 40203141




# 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?

## అధికారికంగా బిడ్ చేసిన ప్రభుత్వం



ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక "ఒలింపిక్స్"ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారతదేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది. ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. "భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటున్నాము." ప్రధాని అన్నారు.గతేడాది ముంబైలో జరిగిన 141వ %×ూజ% సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు.2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాదలజారా-మాంటెర్రే-టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), మరియు దక్షిణ కొరియా (సియోల్-ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.

# కోహ్లీ, రోహిత్ భవితవ్యం మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది: గవాస్కర్



టీమిండియా సీనియర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవితవ్యం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా సిరీస్‌తో తేలిపోనుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చెప్పారు. ఈ ఇద్దరు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రాణిస్తే మరికొంతకాలం ఆడే అవకాశం ఉంటుందన్నారు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని, ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలని సన్నీ సూచించారు. మొన్నటివరకు అత్యంత బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు కఠిన సవాల్ ఎదురుకానుందని గవాస్కర్ అన్నారు.సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ%ొ% 'ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని నేను ఇప్పటికే చెప్పా. ఎలా గెలవన్నది పక్కన పెడితే.. సిరీస్ మాత్రం కచ్చితంగా నెగ్గాలి. ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలి. మొన్నటివరకు బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కఠిన సవాల్ ఎదురుకానుంది. గత కొన్నేళ్లుగా అద్భుతంగా ఆడిన సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల తమ స్థాయి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓడు తుందని ఎవరూ ఊహించలేదు. సీనియర్లు రోహిత్, కోహ్లీ కూడా భారీగా పరుగులు చేయలేదు. అందుకే ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆస్ట్రేలియాలో పేస్‌కు ఎదురొడ్డి నిలవాలంటే మాటలు కాదు. రోహిత్, కోహ్లీలు తమా స॑ తా॒ న ం నిరూపించుకొని కొనసాగుతారా? లేదా? చూడాలి' అని అన్నాడు.

# వినాయక్ శుక్లా విధ్వంసం



రోహిత్ శర్మ హిట్‌మ్యాన్‌గా పేరు తెచ్చుకోవడానికి కారణం అతని భారీ సిక్సర్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, అతని రీసెంట్ ఫామ్ చాలా దారుణంగా పడిపోయింది. సిక్సర్లు కొట్టడంలోనే కాదు.. క్రీజులో నిలవడం కూడా అతనికి కష్టంగా మారింది. రోహిత్ శర్మ వైఫల్యం మధ్య, తన తుఫాను హిట్టింగ్‌తో విధ్వంసం సృష్టించిన ఒక భారతీయ క్రికెటర్ సంచలనంగా మారాడు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ భారత క్రికెటర్ ఇప్పుడు భారత్‌ను వదిలి ఒమన్‌కు ఆడుతున్నాడు. ఈ ఆటగాడు తన ప్రాణాంతక బ్యాటింగ్‌తో టీమ్ ఇండియాకు చాలా నష్టం కలిగించాడు. హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్‌లలో అత్యధిక సిక్సర్లు కొట్టి, అత్యధిక పరుగులు చేసిన రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ వినాయక్ శుక్లా గురించి ఇప్పుడు మాట్లాడుతున్నాం. క్రికెట్ అభిమానులకు వినాయక్ శుక్లా పేరు తెలియదు, కానీ, ఇప్పుడు ఈ ఆటగాడు తన తుఫాను బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచి, సంచలనంగా మారాడు. వినాయక్ శుక్లా హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్ టోర్నమెంట్‌లో ఆడిన 6 ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 275 పరుగులు చేశాడు. ఈ 275 పరుగులు కేవలం 73 బంతుల్లోనే నమోదు కావడం పెద్ద విషయం. శుక్లా సగటు 137.50గా నమోదైంది. అతను 4 మ్యాచ్‌ల్లో అర్ధ సెంచరీలు సాధించాడు. టోర్నమెంట్‌లో అత్యధికంగా 32 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టాడు. వినాయక్ శుక్లా బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 376.71గా నిలిచింది.

# రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కేనా?



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది. కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్ కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడనున్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.



# టీమిండియాకి శిఖర్ ధావన్ సపోర్ట్

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్ వాష్ అయ్యాక టీమిండియా, డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు 8 శాతం మాత్రమే అవకాశం ఉందని క్రికెట్ ఎక్స్‌పర్ట్ అంచనా వేశారు. 2017 నుంచి వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది భారత జట్టు.. 2018-19 ఆస్ట్రేలియా పర్యటనలో ఆసీస్‌ని చిత్తు చేసిన భారత జట్టు, 2020-21 ట్రోఫీలో మొదటి టెస్టు పరాజయం తర్వాత మూడు టెస్టుల్లో రెండింట్లో గెలిచి.. 2-1 తేడాతో సిరీస్ గెలిచింది.. అడిలైడ్ టెస్టులో 36/9 స్కోరుతో కుప్పకూలడం, కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో టూర్ నుంచి వెనక్కి వచ్చేయడంతో భారత జట్టు, 4-0 తేడాతో సిరీస్ ఓడుతుందని అంచనా వేశారు ఆసీస్ మాజీ క్రికెటర్లు. అయితే అజింకా రహానే కెప్టెన్సీలోని భారత జట్టు ఆ అంచనాలను తలకిందులు చేసింది. మెల్‌బోర్న్ టెస్టులో గెలిచి ఊహించని కమ్‌బ్యాక్ ఇచ్చిన భారత్, సిడ్నీ టెస్టుని డ్రా చేసుకుంది. 31 ఏళ్ల తర్వాత గబ్బా కోటను కూల్చి, టెస్టు సిరీస్‌ని కైవసం చేసుకుంది.. 'భారత జట్టుకి ఇంకా సాలిడ్ ఛాన్స్ ఉందని నా గట్టి నమ్మకం. వరుసగా 3 టెస్టులు గెలిస్తే చాలు, ఆస్ట్రేలియా ఛాన్సులు మాయం అవుతాయి. టీమిండియా ఫైనల్ చేరే ఛాన్సులు పెరుగుతాయి. మనం గత రెండు పర్యటనల్లో టెస్టు సిరీస్ గెలిచాం. కాబట్టి అదే ఊపు, అదే కసితో ఆస్ట్రేలియాలో అడుగుపెడితే సిరీస్ గెలవడం, ఫైనల్ చేరడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే టీమిండియాకి పాజిటివ్ థింకింగ్, విన్నింగ్ మైండ్ సెట్ చాలా అవసరం.. ఆస్ట్రేలియాలో అపారమైన అనుభవం ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా.. టీమిండియా విజయానికి చాలా అవసరం. గత పర్యటనలో కూడా అజింకా రహానే, ఛతేశ్వర్ పూజారా అనుభవం వల్లే టీమిండియా కమ్‌బ్యాక్ ఇవ్వగలిగింది. కుర్రాళ్లపైన భారం వేయకుండా సీనియర్లు రాణించి, జూనియర్లలో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నింపారు. ఇప్పుడు ఆ బాధ్యత విరాట్, రోహిత్‌లపైనే ఉంది.. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి కుర్రాళ్లకు అంతర్జాతీయ వేదికలపై అదరగొట్టాలనే కసి ఉంది. శుబ్‌మన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్ గత పర్యటనలో రాణించారు. కాబట్టి మనం రెచ్చిపోతే ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపించాల్సిన సమయం వచ్చింది.. ' అంటూ కామెంట్ చేశాడు టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్.. నవంబర్ 22 నుంచి ప్రారంభమయ్యే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం అభిమన్యు ఈశ్వరన్ బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికయ్యాడు. అలాగే నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా.. ఈ టూర్‌లో టెస్టు ఆరంగ్రేటం చేయబోతున్నారు. వీరితో పాటు ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియాలో టెస్టు మ్యాచ్ ఆడబోతున్నారు.



## ఎనిమిదేళ్ల బాలుడి చేతిలో మోసపోయా కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్

తాను ఎనిమిదేళ్ల బాలుడి చేతిలో మోసపోయానని హీరోయిన్ నివేదా పేతురాజ్ వాపోయారు. తన చేతిలో ఉన్న కరెన్సీని బలవంతంగా లాక్కొని పారిపోయాడన్నారు. కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్ 'ఒరునాల్ కూత్తు', 'పొదువాగ ఎన్‌మనసు', 'టిక్ టిక్ టిక్' వంటి అనేక చిత్రాల్లో నటించిన ఆమె... ఇపుడు చెన్నై నగరంలోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అడయార్ ప్రాంతంలో ఒక బాలుడు చేతిలో మోసపోయినట్టు ఆమె వెల్లడించారు. విషయంలోకి వస్తే.. 'అడయార్ సిగ్నెల్ వద్ద ఎనిమిదేళ్ళ బాలుడు డబ్బులు అడిగాడు. ఉచితంగా డబ్బులు ఇచ్చేందుకు నా మనసు అంగీకరించలేదు. దీంతో రూ. 50 విలువైన పుస్తకాన్ని కొనాలని చెప్పడంతో రూ. 100 నోటు తీయగా, ఆ బాలుడు రూ. 500 అడిగాడు. దీంతో పుస్తకాన్ని బాలుడికి తిరిగి ఇచ్చి, నేను ఇచ్చిన రూ.100 నోటు వెనక్కి తీసుకున్నాను. అయితే, ఆ పిల్లవాడు పుస్తకాన్ని కారులో పడేసి... చేతిలోని రూ.వంద నోటు లాక్కొని పారిపోయాడు' అని పేర్కొంది. ఇది చాలా సిగ్నల్స్ వద్ద జరుగుతున్న విషయమే.

సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఘటనకు సంబంధించిన వీడియోనే ఒకటి వైరల్ అవుతుంటుంది. వాటర్ బాటిల్స్ అమ్మే అతను.. ఒక కారు దగ్గర నిలబడి మూత తీయడానికి ప్రయత్నించగా.. ఆ మూత రాకపోవడంతో, కారులోని యువతి ఆ బాటిల్ తీసుకుని మూత తీసి సదరు వ్యక్తికి ఇవ్వబోగా.. రూ. 20 ఇవ్వాలని అతను చెప్పడంతో చేసేది లేక ఆమె రూ. 20 చెల్లించుకుంటుంది. ఇలాంటి మోసాలు ప్రతి రోజూ చాలా అంటే చాలానే జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు నివేదా పేతురాజ్ కూడా అలాంటి మోసానికే గురయింది.

నివేదా పేతురాజ్ విషయానికి వస్తే.. తెలుగు ప్రేక్షకులకూ ఆమె సుపరిచితమే. 'అల వైకుంఠపురములో' చిత్రంలో సుశాంత్‌కి లవర్‌గా ఆమె నటించింది. 'మెంటల్ మదిలో, చిత్రలహరి, పాగల్, దాస్ కా ధమ్కీ' వంటి చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించింది.



## జోరు తగ్గని త్రిష 'థగ్ లైఫ్'లో బిజీబిజీ

త్రిష కథానాయికగా సినిమాల్లో అడుగుపెట్టి 20 ఏళ్లు పైనే అయింది. అయినా తన జోరు ఇప్పటికీ తగ్గలేదు. అందం, అభినయంతో ఇప్పటికీ తన క్రేజ్‌ను అలాగే మెయిన్‌టెన్ చేస్తోంది. ప్రస్తుతం మరో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ కథానాయకుడిగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో త్రిషతో ఓ పాట సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా చిత్రబృందం వెల్లడించింది. ఇందులో శింబు, జోజు జార్జ్, నాజర్, గౌతమ్ కార్తిక్, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సినీ ప్రియుల ముందుకు రానుంది. ఈ చిత్రంతోపాటు త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వశిష్ట దర్శకత్వంలో యువి. క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిరిస్తోంది. సంక్రాంతికి విడుదల కావలసిన ఈ చిత్రం వాయిదా పడిన సంగతి తెలిసిందే.



## ఆ కామెంట్‌కు నొచ్చుకున్న సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న సామ్.. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొం టోంది. ఇందులో భాగంగా సోమవారం తన ఇన్‌స్టా వేదికగా ఆస్క్ మీ ఎనీ థింగ్ సెషన్ నిర్వహించింది. అభిమానులతో సరదాగా కాసేపు ముచ్చటించింది. అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఈ క్రమంలో ఓ నెటిజన్ సమంతను ఆసక్తికర ప్రశ్న వేశారు. కాస్త బరువు పెరగాలని విజ్ఞప్తి చేశారు. 'ప్లీజ్ మేడం, కాస్త బరువు పెరగండి' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీతో కామెంట్ పెట్టారు. సదరు అభిమాని రిక్వెస్ట్‌పై సమంత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 'మళ్ళీ బరువు గురించే ప్రశ్న. మయోసైటిస్ కారణంగా వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం నేను చాలా స్ట్రిక్ట్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నాను. అందువల్లే నా బరువు ఇలా ఉంది. నా ఆరోగ్య పరిస్థితుల వల్ల నేను ఇలానే ఉండాలి. ఇతరులను జడ్డ్ చేయడం ఆపండి. మనం 2024లో ఉన్నాం. దయచేసిన అవతలి వాళ్లను కూడా బతకనివ్వండి' అంటూ గట్టిగా సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది.



## రహుల్ ప్రీతీపై దారుణ మైన ట్రోలింగ్

రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కన్నడ మూవీ 'గిల్లి'తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో తొలిసారిగా 'కెరటం'లో నటించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో మంచి గుర్తింపును సాధించింది. ఆ తర్వాత సూపర్ స్టార్ మహేశ్‌బాబు, మెగా హీరో రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల్లో అవకాశాలను దక్కించుకొని.. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌కు దూరమైంది. చివరగా తెలుగులో కొండపొలం మూవీలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీగా మారింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది. పెళ్లయిన బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం సోషల్ మీడియాలో రకుల్ ప్రీత్ సింగ్‌పై ట్రోలింగ్ జరుగుతున్నది. దీపావళి పండుగ ఫైర్ క్రాకర్స్ గురించి చేసిన వ్యాఖ్యలను పలువురు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇంటర్వ్యూలో ఓ ప్రశ్నకు రకుల్ బదులిస్తూ.. 'దీపావళికి అంతా ఫైర్‌కాకర్స్ కాలుస్తుంటారు. చిన్నప్పుడు దీపావళి పండుగ సమయంలో మా పాప రూ.500 నోట్ ఇచ్చాడు. ఇప్పుడు రూ.500 ఎందుకిస్తున్నారు? అని అడిగాను. ఈ డబ్బుతోనే కదా నువ్వు ఫైర్‌కాకర్స్ కొని కాలుస్తావు. దాంతో ఎంత కాలుష్యమో తెలుసా? అని ప్రశ్నించారు. అదే డబ్బును అవసరం ఉన్న వారికి పేదవారికి ఇవ్వొచ్చని.. లేకపోతే చాక్‌లెట్స్, ఇంకా ఏమైనా కొని ఇవ్వచ్చని చెప్పారు. ఆయన చెప్పింది నిజమేనని అనిపించిందని, ఆ సమయంలో 5వ తరగతి చదువుతున్నాను. అప్పటి ఇప్పటి వరకు మళ్లీ బాణాసంచా కాల్చలేదు' అంటూ రకుల్ వివరించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు ఆమెపై ట్రోల్ చేస్తున్నారు. ఓ యూజర్ ఖరీదైన బట్టలు ఎందుకు ధరిస్తున్నారు ? అదే డబ్బును పేదలకు దానం చేస్తారా? అని ఒకరు ప్రశ్నించారు. మరొకరు చికెన్ తినే సమయంలో నోట్లు కూడా తింటారా? మరో యూజర్ కామెంట్ చేశాడు. 'దేవుడికి ధన్యవాదాలు. నా తల్లిదండ్రులు ఇలా కాదు. నా బాల్యాన్ని ఎంజాయ్ చేసేందుకు అనుమతించారు. మంచి చెడులకు మధ్య తేడాను కూడా నేర్పించారు' మరో నెటిజన్ అంటూ స్పందించాడు. ఇదిలా ఉండగా.. రకుల్ ప్రీత్ సింగ్ చివరగా ఇండియన్-2 మూవీలో నటించింది. ప్రస్తుతం, హిందీలో అజయ్ దేవగన్‌తో 'దే దే ప్యార్ దే 2' మూవీలో నటించనున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానున్నది.

## బాక్సాఫీస్‌ను రూల్ చేయబోతున్న విజయ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా దళపతి 69. హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే దళపతి 69 కొత్త షెడ్యూల్ షురూ అవగా.. విజయ్‌తోపాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతూ.. విజయ్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రం ఓవర్సీస్ థియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయాయన్న వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం రూ.78 కోట్లు పలికాయి. ఈ ధర ది గోల్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం. విజయ్ సినిమాకు క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో ఈ ఒక్క వార్త చెప్పకనే చెబుతోంది. దళపతి-హెచ్ వినోథ్ కాంబో బాక్సాఫీస్‌ను రూల్ చేయడం పక్కా అని అర్థమవుతోంది. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం 2025 దీపావళి కానుకంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో దళపతి 69 చివరి సినిమా కానుందని తెలిసిందే. మరి విజయ్ లాస్ట్ సినిమా ఎలాంటి జోనర్‌లో ఉండబోతుందో అంటూ.. ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## సింహంతో.. నరసింహం బాలకృష్ణతో సరదాగా సూర్య ముచ్చట్లు

బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'అన్‌స్టాపబుల్ టాక్ షో' మూడు సీజన్లు పూర్తి చేసుకున్న నాలుగో సీజన్ నడుస్తోంది. తాజా ఎపిసోడ్‌కి తమిళ స్టార్ సూర్య అతిథిగా హాజరై సందడి చేశారు. తన భార్య జ్యోతిక, తమ్ముడు కార్తి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాలకృష్ణతో సరదాగా మాట్లాడారు. కార్తి తన ఫోన్‌లో సూర్య నంబర్‌ను ఏమని సేవ్ చేసుకుంటారని అడగ్గా.. అది అవుట్ ఆఫ్ సిలబస్ అంటూ నవ్వులు పూయించారు. మొదటి క్రష్ ఎవరో చెప్పాలని కోరగా.. 'వద్దు సర్ ఇంటికి వెళ్లాలి.. గొడవలు అవుతాయని' సరదాగా చెప్పారు. జ్యోతిక లేకుండా తన జీవితాన్ని ఊహించుకోలేనని సూర్య ఎమోషనల్ అయ్యారు. మానవత్వం ఉన్న మనిషిగా నలుగురికి సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందన్నారు. బాలకృష్ణ కార్తికి లైవ్‌లో ఫోన్ చేసి సూర్య గురించి అడగ్గా.. ఒక హీరోయిన్ అంటే సూర్యకు బాగా ఇష్టమని అన్నాడు. దీంతో కార్తిని 'నువ్వు కార్తివి కాదు.. కత్తివి రా' అని సూర్య అన్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written